ఈనాడు
తూర్పుగోదావరి
శుక్రవారం జూన్ 27, 2025


# చెడు అలవాట్లకు దూరంగా ఉండండి

**దేవీచౌక్, న్యూస్‌టుడే:** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పలువురు వక్తలు సూచించారు. గురువారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక, అక్రమ రవాణా నిరోధక దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ విద్యార్థులు యుక్త వయసులో కొత్త అలవాట్లవైపు మొగ్గుచూపుతారన్నారు. తల్లిదండ్రులు, గురువుల మార్గదర్శకత్వంలో మంచి, చెడును అవగాహన చేసుకుని ప్రవర్తించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్.కె.మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సీహెచ్ లావణ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల వలలో చిక్కుకుని జీవితాలను పాడుచేసుకోవద్దని కోరారు. అంతర్జాతీయ సజ్జన్ సమాజ్ స్థాపకులు ఆచార్య ఎం.ఎ.అబిలాష్ , అధ్యాపకులు, సిబ్బంది, ఎన్‌సీసీ, యూత్‌రెడ్ క్రాస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, అధికారులు

సాక్షి
తూర్పుగోదావరి

శుక్రవారం । 27 । జూన్ । 2025

# మత్తుకు బానిసలైతే జీవితం నాశనమే




ఆర్ట్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత, అధికారులు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత
- ఘనంగా మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం

**కంబాలచెరువు:** మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా గురువారం ఆర్ట్స్ కళాశాలలో నావిగేషన్ ఫర్ డ్రగ్ ఫ్రీ ఇండియా 2025 అనే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి సునీత మాట్లాడుతూ నల్సా స్కీమ్ లో భాగంగా పిల్లలు, విద్యార్థులు, దివ్యాంగులు, వయోవృద్ధులకు సంక్షేమ పథకాలు ఉన్నాయన్నారు. మత్తుకు యువత ఆకర్షితులు కాకుండా నిగ్రహంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10 వ తరగతి విద్యార్థులకు డ్రగ్స్ వాడకం, కలిగే అనర్థాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్కే, డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సీహెచ్ లావణ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగ రాహుల్, ఈగల్ ఇన్స్పెక్టర్ పీవీ సూర్యమోహన్ రావు పాల్గొన్నారు.

www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 27 జూన్ 2025

తూర్పుగోదావరి



# ఘనంగా మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం

**అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం గురువారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.**

ప్రజాశక్తి - యంత్రాంగం

**రాజమహేంద్రవరం** ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర. ఆర్.కె. అధ్యక్షతన నిర్వహించిన దినోత్సవంలో జిల్లా ప్రిన్సిపల్ జడ్జి గంధం సునీత పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు యుక్త వయసులో ఉత్సాహంగా, చురుకుగా ఉంటారని కొత్త అలవాట్లు వైపు మొగ్గు చూపుతారని, ఫలితంగా ప్రమాదకర వ్యక్తుల ద్వారా మాదకద్రవ్యాల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తల్లిదండ్రులు, గురువుల మార్గదర్శకత్వంలో మంచి చెడును అవగాహన చేసుకుని ప్రవర్తించాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, నివారణ మార్గాలు గురించి ఉదాహరణలతో సమగ్రంగా వివరించారు. అంతర్జాతీయ సజ్జన సమాజ్ స్థాపకుడు ఆచార్య ఎంఎ.అభిలాష్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సిహెచ్.లావణ్య మాట్లాడారు.

**కొవ్వూరు** యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి ఆరోగ్యాన్ని, బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఆర్‌డిఒ రాణి సుస్మిత సూచించారు. డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవంలో ఆమె మాట్లాడారు. ఎక్సైజ్ సిఐ కె.సత్యనారాయణ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరంగా తీసుకునే చర్యల గురించి వివరించారు. మత్తు పదార్థాలు వాడినా, అమ్మినా శిక్షార్హులవుతారని సూచించారు. ప్రిన్సిపల్ జె.సునీత ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు ఎబిఎస్ కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. రూరల్ సిఐ కె.విజయ్ బాబు, ప్రిన్సిపల్ ఎం.రామ్మోహన్, వైస్ ప్రిన్సిపల్ వై.రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

**నిడదవోలు రూరల్** సమిశ్రగూడెంలోని వికాస్ కాలేజీల్లో విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. మత్తు విషవలయాన్ని చేదించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎక్సైజ్ స్టేషన్ సిఐ ఆర్.జైరామ్, సిబ్బంది పాల్గొన్నారు.




రాజమహేంద్రవరంలో పాల్గొన్న జడ్జి గంధం సునీత

**నిడదవోలు** పట్టణంలోని చర్చిపేటలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు మద్యం మాదక ద్రవ్యాల నుండి యువతను కాపాడుకుందాం.. డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో యు.బాల రాజు, ఎం.ప్రసాద్, టి.దీపు, టి.రాజు, పోసి నాగయ్య, చంద్రరావు, జి.రాంబాబు పాల్గొన్నారు.

# Int'l Day against drug abuse marked with rallies in EG




**EXPRESS NEWS SERVICE**
@ Rajamahendravaram

THE International Day Against Drug Abuse and Illicit Trafficking was observed on Thursday with grand rallies and awareness programmes in Rajamahendravaram, Bhimavaram and Eluru.

At Rajahmundry, East Godavari District Principal Sessions Judge Gandham Sunitha addressed students at Government Autonomous College, cautioning that youth, being curious and energetic, are susceptible to harmful influences. She stressed the role of parents and teachers in guiding students towards the right path.

College Principal Ramachandra RK urged students to stay away from drugs.

A large rally led by District Collector P Prasanthi and SP D Narasimha Kishore marched through the city to raise public awareness.

In Eluru, District Collector K Vetri Selvi and SP K Pratap Shiva Kishore led a human chain at Parade Grounds. They stressed connecting youth with arts, music and sports, and extending anti-drug efforts to villages and slum areas under the Nasha Mukt Bharat Abhiyan.

RNI : APTEL 2012/47045 Post Regd No. GTR/79/2024-26

Estd. 2009

సత్యాగ్రహం

SATYAGRAHAM

దిన పత్రిక

Pubilshing from GUNTUR, KAKINADA

# ట్రాఫిక్ రూల్స్, డ్రగ్స్ విముక్త భారత్ పై ఎన్ సీసీ స్టూడెంట్స్ కి ప్రత్యేక శిక్షణ



నరసరావుపేట, జూన్ 26 (సత్యాగ్రహం) : ట్రాఫిక్ రూల్స్, డ్రగ్స్ విముక్త భారత్ అనే అంశంపై గురువారం స్థానిక ఆదిత్య గ్లోబల్ యూనివర్సిటీలో ఎన్ సీసీ స్టూడెంట్స్ కి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 18 ఆంధ్ర బెటాలియన్ మరియు క్యాంప్ కమాండర్ మేజర్ మహమ్మద్ కె ఆసిఫ్ ఆధ్వర్యంలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సీ సీ) క్యాడేట్ల కు ట్రాఫిక్ రూల్స్ , నషాముక్త భారత్ అనే అంశాలపై హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్ట్ ధరించకపోవడం, అతివేగంగా వాహనాలు నడపటం, మద్యం సేవించి వాహనాలు నడపడం, బైక్ స్టంట్ లు వేయటం వంటి అనేక అంశాల వళ్ళ జరిగే ప్రమాదాలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీడియోలతో ఎన్ సీ సీ క్యాడేట్ లకు కాకినాడ కు చెందిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్ వివరించారు. నషా ముక్త భారత్ అనే అంశం మీద మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక అని, యువత మాదకద్రవ్యాల బారిన పడటం మూలంగా దేశ ప్రగతికి విఘాతమని అన్నారు. చెడు వ్యసనాలు బారిన పడడం ద్వారా తల్లిదండ్రులకు వారి మీద ఆధారపడిన వారికి తీరని మనోవేదనను మిగులుస్తున్నారని అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి కుటుంబ ఉన్నతికి ,దేశ ఉన్నతకి పాటుపడాలని అన్నారు. మేజర్ ఆసిఫ్, (ఎన్ సీ సీ) అధికారులు, క్యాడెట్లు తో మాదకుద్రవ్యాలకు వ్యతిరేకంగా పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యూనివర్సిటీ క్యాంపస్ లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా శాంతియుత ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్ హేమంత్ కుమార్, ట్రాఫిక్ పోలీసులు, (ఎన్ సీ సీ) అధికారులు పీ ఐ స్టాఫ్, క్యాడేట్లు పాల్గొన్నారు.

www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 27 జూన్ 2025






# మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం

ప్రజాశక్తి - యంత్రాంగం

**నషా ముక్త్ భారత్ కార్యక్రమంపై గురువారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో అవగాహనా ర్యాలీలు, సదస్సులు నిర్వహించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.**

**గండేపల్లి** మండలంలోని ఆదిత్య గ్లోబల్ యూనివర్సిటీలో 18 ఆంధ్ర బెటాలియన్, క్యాంప్ కమాండర్ మేజర్ మహమ్మద్ కె.ఆసిఫ్ ఆధ్వర్యంలో నషా ముక్త భారత్‌పై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కాకినాడ ట్రాఫిక్ సిఐ ఎన్.రమేష్ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక అని, యువత మాదకద్రవ్యాల బారిన పడటం మూలంగా దేశ ప్రగతికి విఘాతమని అన్నారు. అనంతరం యూనివర్సిటీలో మాదక ద్రవ్యాలకు వ్యతి రేకంగా శాంతియుత ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్ హేమంత్‌కుమార్, ట్రాఫిక్ పోలీసులు, ఎన్‌సిసి అధికారులు, క్యాడెట్లు పాల్గొన్నారు. **కాకినాడ** అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో పిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ రత్నారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో టూ టౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ కెవిఎస్.సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.అంజనేయులు, పూర్వ జిల్లా గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డి, సమన్వయకర్త ఆర్.రవిశంకర్ పట్నాయక్, క్లబ్ వ్యవస్థాపకులు దిలీప్‌కుమార్ సదనాని, సీనియర్ అడ్వకేట్ సునీల్‌కుమార్ మాట్లాడారు. **జగ్గంపేట** మండలంలోని ఇర్రిపాక ఎంపియుపి పాఠశాల వద్ద సెక్టార్ సూపర్‌వైజర్ అమ్మాజీ అధ్యక్షతన నషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఎం.పూర్ణిమ పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, గ్రామంలో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జి.సుధా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం నుంచి రెవెన్యూ డివిజనల్ కార్యాలయం మీదుగా మున్సిపల్ సెంటర్ వరకూ అవగాహన ర్యాలీ జరిగింది. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీహరిరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, సిఐలు జయశంకర్, కృష్ణభగవాన్, ఎస్‌ఐలు వి.మౌనిక, పివిఆర్.మూర్తి, మున్సిపల్ ఎఇ పివి.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. **జగ్గంపేట** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డి.చెన్నరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాల నిరోధంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సిహెచ్.బాలరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే వివిధ ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో జగ్గంపేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, సిడిపిఒ ఎం.పూర్ణిమ, ఎస్‌ఐలు రఘునాధరావు, యు.శివనాగబాబు, జి.సతీష్, తదితరులు పాల్గొన్నారు. **పిఠాపురం** మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని ఉప్పాడ బస్ స్టాండ్ సెంటర్లో జరిగింది. ఈ సందర్భంగా సిఐ జి.శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, విద్యాసంస్థల అధినేతలు, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.



**గండేపల్లిలో ఎన్‌సిసి క్యాడెట్లకు శిక్షణ ఇస్తున్న ట్రాఫిక్ సిఐ రమేష్**